## క్లుప్తంగా

### మహిళా రైతు కుటుంబానికి రూ.7 లక్షల చెక్కు అందజేత


మృతురాలి భర్తకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

**మార్కాపురం:** మండలంలోని కొండేపల్లి గ్రామానికి చెందిన ఎం.ఆదినారాయణమ్మ ఇటీవల అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోగా ప్రభుత్వం మంజూరు చేసిన రూ.7 లక్షల చెక్కును సోమవారం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి తన నివాసంలో ఆమె భర్త కృష్ణారెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఏడీఏ రమాదేవి, ఏవో డి.శ్రీనివాసులు, సర్పంచ్ కుందురు బాలమ్మ, ఎంపీటీసీ మల్లారెడ్డి, గ్రామ పెద్ద కుందురు వెంకటరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కొలగట్ల శివారెడ్డి పాల్గొన్నారు.

### డిగ్రీ కళాశాలలో స్కిల్ హబ్ సెంటర్ ప్రారంభం

**యర్రగొండపాలెం:** స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్‌లో డొమస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సును ప్రారంభించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌నాయుడు, స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ ఎస్.రమేష్ సోమవారం తెలిపారు. స్కిల్ హబ్ సెంటర్‌లో నిరుద్యోగ యువతకు ప్రస్తుతం డిమాండ్‌లో ఉన్న కోర్సుల్లో మూడు నెలలపాటు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు. డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో టెన్త్, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు అర్హులని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు సెల్ నంబర్లు: 99499 14337, 99854 19272, 95026 38162 సంప్రదించ వచ్చని తెలిపారు.

### మల్లికార్జున స్వామి ఆలయానికి లక్ష విరాళం


ధర్మకర్తకు లక్ష నగదు అందజేస్తున్న దాతలు

**తాళ్లూరు (ముండ్లమూరు):** మండలంలోని గుంటిగంగా భవాని అమ్మవారి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన శ్రీమల్లికార్జునస్వామి వారి ఆలయంలో ధూపనైవేద్యం కోసం లక్ష రూపాయల విరాళం ఆలయ ధర్మకర్త సన్నెబోయిన హనుమంతరావుకి సోమవారం అందజేశారు. మండలంలోని తూర్పుగంగవరం గ్రామానికి చెందిన గూడా వెంకటరెడ్డి కుమారుడు చిన బ్రహ్మారెడ్డి, ఆయన కుమారులు ప్రసాదరెడ్డి, శ్రీధర్‌రెడ్డిలు, వారి కుటుంబ సభ్యులు ఆలయంలో దీపారాధన కోసం లక్ష రూపాయల నగదు అందజేశారు.

### ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సన్మానం


విద్యార్థిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**గిద్దలూరు రూరల్:** గుంటూరుకు చెందిన చలపతి విద్యాసంస్థలు ఈ నెల 10వ తేదీన గుంటూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి ప్రతిభా పాటవ పరీక్షల్లో గిద్దలూరు మండలం కె.ఎస్.పల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న కె.రాకేష్ 47వ ర్యాంక్ సాధించి రూ.10 వేలను ప్రోత్సాహక బహుమతి పొందాడు. సోమవారం ఆ విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్‌జీ మంజురేఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

### యువతలో క్రీడా శక్తిని పెంపొందించాలి


క్రీడావస్తువులు అందజేస్తున్న చైర్మన్ వెంకట సుబ్బయ్య

**గిద్దలూరు రూరల్:** యువతలో క్రీడా శక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్రా క్రీడా మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య అన్నారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం ఆడుదాం ఆంధ్రా మహోత్సవంలో భాగంగా క్రీడావస్తువులను క్రీడాకారులకు అందజేశారు. క్రీడలు 15వ తేదీ నుంచి జనవరి 26వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. వైస్ చైర్మన్ ఆర్‌డీ ఆరామకృష్ణ, కమిషనర్ వై.రామకృష్ణయ్య, నగర పంచాయతీ సిబ్బంది వలి, సాయి, ఆసీస్ పాల్గొన్నారు.

### రేపు యాదవుల కార్తీక వనభోజనం

**గిద్దలూరు రూరల్:** మండలంలోని కె.ఎస్.పల్లె వద్ద భీమలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 13న యాదవులకు కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు ఓ.వెంకటయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కార్తీక మాసంలో ఆలయ ప్రాంగణంలో పూజించిన గంగమ్మ, గౌరమ్మలను సగిలేరువాగు సమీపంలో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేసినట్లు తెలిపారు.

# శివాలయాల్లో కార్తీక పూజలు


బేస్తవారిపేట: ప్రత్యేక అలంకరణలో సత్యమణికంఠేశ్వరుడు


కేతగుడిపిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కేపీ కుటుంబ సభ్యులు


గిద్దలూరు రూరల్: నాగశంకర్‌ను సన్మానిస్తున్న వాసవి వాకర్ నిర్వాహకులు


పెద్దదోర్నాల: చెన్న మల్లేశ్వరాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


తాళ్లూరు : పూజలు చేస్తున్న, జెడ్పీటీసీ, ఎంపీపీలు, భక్తులు

**మార్కాపురం టౌన్:** కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకుని మార్కాపురంలోని జగదాంబ సమేత మార్కండేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అర్చకులు వరుణ్‌తేజ, ఆంజనేయశర్మ, శ్రీధర్ శర్మ అభిషేకాలు చేశారు. ఆలయ ఈఓ చెన్నకేశవ రెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ కేశవశర్మ, కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**కొనకనమిట్ల:** మండలంలోని గొట్లగట్టు, కొనకనమిట్ల, రేగడపల్లి, పెదారికట్ల, ఎదురాళ్లపాడు, చినారికట్ల, బ్రాహ్మణపల్లి, సలనూతల, అంబాపురం గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు శ్రీశైలం, భైరవకోన, రామతీర్థం ఆలయాలకు తరలివెళ్లారు.

**తర్లుపాడు:** మండలంలోని తర్లుపాడు, నాగెళ్లముడుపు, కేతగుడిపిలోని కేదారేశ్వర స్వామి ఆలయాలు శివ నామస్మరణతో మారుమోగాయి. కేతగుడిపిలోని కేదారేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే కేపీ కుటుంబ సభ్యులు పాల్గొని అభిషేకాలు చేశారు. స్వామివారిని అర్చకులు జే.నాగరాజు శర్మ, రాము, రాఘవ, పవన్‌శర్మ ప్రత్యేకంగా అలంకరించారు.

**భక్తిశ్రద్ధలతో కార్తీక సోమవారం పూజలు**

**గిద్దలూరు రూరల్:** కార్తీక సోమవారం సందర్భంగా మండలంలోని కె.ఎస్.పల్లె సమీపంలోని భీమలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న నాగశంకర్‌ను వాసవీ వాకర్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. భక్తులకు పెద్ద సంఖ్యలో అన్నదానం చేశారు. పట్టణంలోని పాతాళనాగేశ్వర స్వామి ఆలయంలో, ముండ్లపాడు గ్రామంలోని భవాని శంకర్ స్వామి ఆలయంలో, పలువులవీడు క్షేత్రంలో కార్తీక సోమవారం పూజలు చేశారు. వాసవీ క్లబ్ నిర్వాహకులు సుధాకర్, శ్రీకాంత్, సత్యనారాయణ, చెంచయ్య పాల్గొన్నారు.

**బేస్తవారిపేట:** కార్తీక సోమవారం సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని మోక్షగుండం ముక్తీశ్వరక్షేత్రం, ఒందుట్లలోని బృగుమహేశ్వరక్షేత్రం, పిటికాయగుళ్లలోని పిఠికేశ్వర ఆలయం, బేస్తవారిపేటలోని శివాలయాలకు పెద్ద ఎత్తున భక్తులు చేరుకున్నారు. ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.

**పెద్దదోర్నాల:** కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు దేవాలయాల్లో భక్తులు భారీగా చేరుకొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పార్వతీ సమేత చెన్న మల్లేశ్వరాలయంలో కార్తీక సోమవారం సందర్భంగా పూజలు చేశారు. స్వామి వారికి అభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు కొండవీటి సుదర్శనాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

**వైభవంగా మహారుద్ర యజ్ఞం**

**తాళ్లూరు (ముండ్లమూరు):** మండలంలోని లక్కవరంలో శ్రీకాశీవిశ్వేశ్వర ఆలయంలో సూర్యునికి మహా ఇష్టమైన రోజు కార్తీక మాసం చివరి సోమవారం మహారుద్ర యజ్ఞం వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఆవుల కృష్ణస్వామి ఆధ్వర్యంలో గణపతి హోమం, నవగ్రహ పూజా, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. సుమారు ఐదు వేల మంది భక్తులు మహాయజ్ఞ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి అభిషేక పూజలు చేశారు. ఎంపీపీల సంఘ జిల్లా అధ్యక్షుడు వాకా వెంకటరెడ్డి, తాళ్లూరు జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, ముండ్లమూరు, దొనకొండ ఎంపీపీలు సుంకర సునీతాబ్రహ్మారెడ్డి, ఉషామురళి, నాయకులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, దర్శి సీఐ జె.రామకోటయ్య, వైస్ ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి, వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

# ఎస్సీ కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి


సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

**మార్కాపురం రూరల్:** దళిత కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గజ్జలకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగనన్న పాలనలో కుల, మత, వర్గ, పార్టీ బేధాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఆర్బీకేల ద్వారా సలహాలు, సూచనలివ్వడంతోపాటు రైతు భరోసా అందిస్తున్నారని పేర్కొన్నారు. నాడు–నేడు ద్వారా పాఠశాలలు, వైద్యశాలలు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నారు బాపన్‌రెడ్డి, తూర్పుపల్లి ఎంపీటీసీ మాలపాటి శ్రీనివాసరెడ్డి, గజ్జలకొండ ఎంపీటీసీ జమ్మలమూడి రమేష్, కొండేపల్లి ఎంపీటీసీ కుందురు మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీలు గాయం నాగేంద్రరెడ్డి, శేషంసైమన్, తమ్మినేని ఓబుల్‌రెడ్డి, జె.రమేష్, కొలగట్ల శివారెడ్డి, ఎల్.శేఖర్, ఎంపీడీఓ తోట చందన, సచివాలయాల కన్వీనర్ పొందుగుల శ్రీనివాసరెడ్డి, ఏపీఎం రమేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వమానవాళి జరిపే ఏకైక పర్వదినం క్రిస్మస్

- జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ


బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డిలను సన్మానిస్తున్న పాస్టర్లు

**దర్శి:** ప్రపంచంలోని అన్ని దేశాల్లో సర్వమానవాళి జరుపుకునే ఏకైక పర్వదినం క్రిస్మస్ అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో సోమవారం దర్శి రీజియన్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జి.ఏసుదాసు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ బూచేపల్లి కుటుంబం క్రైస్తవులకు క్రిస్మస్ పర్వదినానికి సహకారం అందిస్తోందన్నారు. పాస్టర్లను ఘనంగా సన్మానిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీస్తు పుట్టిన రోజును పురస్కరించుకుని క్రీస్తు ప్రేమను క్రియల్లో చూపడమే నిజమైన క్రిస్మస్..అని దర్శి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. తాము కూడా తమ ఇంట్లో ఏటా బంధుమిత్రులతో కలిసి క్రిసమ్స్ జరుపుకుంటున్నామన్నారు. బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా 20 ఏళ్లుగా దర్శి నియోజకవర్గంలోని పేద ప్రజలకు సేవలందిస్తున్నామన్నారు. ఏటా దర్శి నియోజకవర్గంలోని పాస్టర్ల దంపతులకు నూతన వస్త్రాలు బహూకరించడం, ఈ నెల 21వ తేదిన క్రిస్మస్ పర్వదినం మరియు ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని దర్శిలోని తమ నూతన గృహ ఆవరణలో సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తామన్నారు. పాస్టర్ల దంపతులు విధిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఒంగోలుకు చెందిన పీస్ గాస్పెల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు బుర్రె శ్యాంసన్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత గాలిముటి దేవప్రసాద్ మాట్లాడుతూ పాలనలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, క్రిస్టియన్ ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి దేనన్నారు. సంక్షేమ రథసారథి జగన్‌మోహనరెడ్డికి పాస్టర్లు క్రైస్తవులు దళిత వర్గాల ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, దర్శి రీజియన్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ రీజినల్ ప్రెసిడెంట్ పి. డేవిడ్ ఆర్సన్, దర్శి, దొనకొండ, కురిచేడు, ముండ్లమూరు, తాళ్లూరు మండలాలకు చెందిన ప్రేయర్ ఫెలోషిప్ అధ్యక్షుడు బండి మార్కు, జి.కోటయ్య, దాసరి కోటేశ్వరరావు, మిరియన్, రమణారెడ్డి, సీనియర్ పాస్టర్లు నిరీక్షణ కుమార్, శ్రీరాం, ఏసుబాబు, జిఎస్ పాల్, డేనియల్‌పాల్, అనిల్ పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి


సిద్ధవరంలో సంక్షేమ పట్టికను ఆవిష్కరిస్తున్న ఉడుముల


బేస్తవారిపేట: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు


దర్శి: అభివృద్ధి పథకాల బోర్డును ప్రారంభిస్తున్న వెంకటరెడ్డి, నాయకులు


త్రిపురాంతకం మండలం విశ్వనాథపురంలో.

- ప్రజలకు మాజీ ఎమ్మెల్యే ఉడుముల విజ్ఞప్తి

**కొనకనమిట్ల:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధిపై వాస్తవాలు గ్రహించి వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం సిద్ధవరం గ్రామంలో సర్పంచ్ రావినూతల మరియమ్మ, ఇమ్మానియేలు అధ్యక్షతన నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.18 కోట్లు అందించినట్లు తెలిపారు. అనంతరం ఎస్సీ కాలనీలో పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి జనార్దన్, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, పార్టీ నేతలు సూరవరపు పెదవెంకటరెడ్డి, మోరా శంకర్‌రెడ్డి, ఎంపీటీసీ మీరావళి, ఎఫ్రాయిమ్, నాగేశ్వరరావు, వై.ప్రమీల, టి.నాగిరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**మార్కాపురం టౌన్:** పట్టణంలోని 17 సచివాలయం పరిధిలోని 30 వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ మాట్లాడుతూ.. సచివాలయం పరిధిలో డీబీటీ, నాన్ డీబీటీ కింద 4,753 మందికి రూ.38.53 కోట్లు అందించినట్లు తెలిపారు. వార్డులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఇస్మాయిల్, డీఈ సుబానీ, కౌన్సిలర్లు నాగఅరుణ, నాసర్‌వలి, నాయకులు కరీంసా, మహమ్మద్, సీహెచ్ శ్రీను, జేసీఎస్ కన్వీనర్ రవిచంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**జగనన్నతోనే పేదల సంక్షేమం సాధ్యం**

**ముండ్లమూరు:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పేదల సంక్షేమం సాధ్యమని మండల జేసీఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి తెలిపారు. మండలంలోని ఉమామహేశ్వరపురంలో సోమవారం రాత్రి వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల్లోని పేదలకు జగనన్న ద్వారానే న్యాయం చేకూరుతుందన్నారు. పేదలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు నేరుగా అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను చేసుకోవడం మన బాధ్యత అన్నారు. ఇంటింటికీ తిరిగి మా నమ్మకం నువ్వే జగన్ బుక్‌లెట్స్‌ను ప్రజలకు అందజేసి వారికి చేకూరిన లబ్ధిని వివరించారు. వైస్ ఎంపీపీ వేముల పద్మాజానకిరామయ్య, సర్పంచ్ వేముల పద్మావతి శ్రీనివాసరావు, నాయకులు నంబూరి గురవయ్య, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**బేస్తవారిపేట:** మండలంలోని జేబీకే పురంలో వై ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమాన్ని సోమవారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సచివాలయంలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల బోర్డును, గ్రామంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ పి.వెంకటరాజు, మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజామీయా, సచివాలయ కన్వీనర్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**దర్శి:** ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే 2024 ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి ముఖ్యమంత్రి కావాలని మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని పెద్ద ఉయ్యాలవాడ సచివాలయం పరిధిలో సర్పంచ్ పోతంశెట్టి సీతారావమ్మ అధ్యక్షతన రాష్ట్రానికి సీఎం జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో అభివృద్ధి ఫొటోలను ప్రారంభించి గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పార్టీలకతీతంగా ఇంటింటికి గడప గడపకు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహనరెడ్డి చరిత్రలో నిలిచిపోతారని చెప్పారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు పెట్టి ఆ పార్టీ నాయకులే ప్రభుత్వ లబ్ధి దోచుకున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం వలంటీర్లు పథకాలన్నీ నేరుగా లబ్ధిదారులు ఇంటికే చేర్చడంపై ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. జేసీఎస్ కన్వీనర్ బత్తినేని వెంకటేశ్వర్లు, గ్రీనరీ అండ్‌బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, గ్రామ నాయకులు మురళి పాల్గొన్నారు.

**త్రిపురాంతకం:** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరం మద్దతుగ నిలవాలని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. త్రిపురాంతకం మండలం విశ్వనాథపురంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన వారంతా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదవారి తరపున పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఎస్. పోలిరెడ్డి, సచివాలయ కన్వీనర్ యల్లారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు శాసం రంగబాబు, గుడిమెట్ల రంగయ్య, గాలెయ్య, వెంకటేశ్వర్లు మహిళ నాయకురాలు సరళ పాల్గొన్నారు.

## క్లుప్తంగా..

### గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు


నూతన వస్త్రాలు అందుకుంటున్న మహిళలు

**దొనకొండ:** మండలంలోని గంగదేవిపల్లిలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో 4వ గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో బేస్తవారిపేటకు చెందిన క్రైస్ట్ ఫర్ ఇండియా మిషన్ సొసైటీ డైరెక్టర్ బ్రదర్ ఆర్.సుధాకర్‌రావు, ఎస్ఐ సైదుబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 80 మంది సేవకులు, 40 మంది వికలాంగులు, 45 మంది విధవరాండ్రు, 80 మంది పిల్లలకు నూతన వస్త్రాలు అందజేసి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్లు డాక్టర్ ఫ్రాంక్లిన్, ఎఫ్.రాయల్, శారీస్, శ్యామ్ శేఖర్, నతానియేల్, దాస్, యోహాను, యేసయ్య, జాన్సన్, పాపారావు, శ్యాంబాబు, కృష్టాఫర్ పాల్గొన్నారు.

### వైద్య విద్యార్థికి ల్యాప్‌టాప్ బహూకరణ

**మార్కాపురం:** కంభం పట్టణం సమీపంలోని కందులాపురానికి చెందిన ఆటో డ్రైవర్ సీహెచ్ నాగిరెడ్డి కుమారుడు రాజేశ్వరరెడ్డి గుంటూరులో వైద్య విద్య అభ్యసిస్తున్నాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో తనకు అవసరమైన ల్యాప్‌టాప్ కొనలేని పరిస్థితి. ఈ విషయాన్ని మార్కాపురంలోని కందుల ఒబుల్‌రెడ్డి హస్పిటల్ చైర్మన్ డాక్టర్ గౌతమ్‌నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వైద్య విద్య సంబంధిత సాఫ్ట్‌వేర్లతో కూడిన ల్యాప్‌టాప్‌ను రెడ్డి సంఘ వనభోజన కార్యక్రమంలో రాజేశ్వరరెడ్డికి అందజేశారు. తమ ట్రస్టు తరపున నలుగురు విద్యార్థులకు కాలేజీ, హాస్టల్ ఫీజు కూడా అందజేస్తున్నట్లు గౌతమ్ నాగిరెడ్డి తెలిపారు.

### ప్రభుత్వ చీఫ్ ఖాజీపై విచారణ

**గిద్దలూరు రూరల్:** ప్రభుత్వ చీఫ్ ఖాజీ నాయబ్ రసూల్‌పై ముస్లిం పెద్దలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి డాక్టర్ సునీల్‌కన్నా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ డి.సీతారామయ్య సమక్షంలో విచారణ చేపట్టారు. నాయబ్ రసూల్‌పై వచ్చిన ఆరోపణలపై నాయబ్‌రసూల్, ముస్లిం పెద్దలను కలిసి వాస్తవాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి నివేదికలను కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు తెలిపారు.

### దైవమార్గంలో పయనించాలి


పూజా మహోత్సవం నిర్వహిస్తున్న గురూజీ

**గిద్దలూరు రూరల్:** ప్రతి ఒక్కరూ దైవమార్గంలో పయనించాలని చాముండేశ్వరి గురుదత్తపీఠం ఆస్థానం చైర్మన్ కొడకండ్ల శ్రీరామశరణ్‌శర్మ గురూజీ అన్నారు. పోలంరెడ్డి బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ఒంగోలు హైవేలో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన అయ్యప్పస్వాముల పడిపూజా మహోత్సవంలో ఆయన మాట్లాడారు.

భక్తులకు అన్నదానం చేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పిడతల సాయికల్పనారెడ్డి, నిర్వాహకులు యర్రారెడ్డి, యోగీశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# పేకాట గుట్టు

**దర్శి:** కురిచేడు మండలంలో పేకాట గుట్టు పెరుమాళ్ల కెరుక అన్న సామెతగా కథనాలు వినిపిస్తున్నాయి. పేకాటరాయుళ్ల సమాచారం పోలీసులు తెలుసుకుని నగదు స్వాధీనం చేసుకుని జూదరులను అరెస్టు చేసి కోర్టుకు అప్పగిస్తారు. కురిచేడు మండలం దేకనకొండ సమీపంలోని రైల్వేట్రాక్ వద్ద ఒంగోలు జేడీ టీం, సెబ్ పోలీసులు ఆదివారం వలపన్ని పట్టుకున్నారు. ఒంగోలు పోలీసులకు పేకాట శిబిరంలో భారీ మొత్తంలో నగదు, ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్లు లభ్యమయ్యాయి. శిబిరంలో పల్నాడు, ప్రకాశం జిల్లాలకు చెందిన వారు పాల్గొంటున్నట్లు సమాచారం. పేకాట రాయుళ్ల వద్ద పోలీసులు నెల మామూళ్లు పుచ్చుకుని వారే ప్రోత్సహిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒంగోలు పోలీసులకు 12 ద్విచక్ర వాహనాలు ,12 సెల్‌ఫోన్లు లభించాయి. ఏడుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేశారు. మిగిలిన ఐదుగురు పేకాటరాయుళ్లు పరారీలో ఉన్నారు. వీరిలో ఇద్దరు మండల ప్రజాప్రతినిధికి ప్రధాన అనుచరులని, బంధువులని తెలుస్తోంది. వారిని తప్పించే దిశలో ఆ ప్రజాప్రతినిధి ప్రయత్నం చేస్తున్నా వారి ద్విచక్ర వాహనాలు, మొబైల్‌ఫోనులు పోలీసుల వద్ద ఉండటంతో తేలుకుట్టిన దొంగల్లా మిన్నకుండిపోయారు.

ప్రధానంగా ఆ ప్రజాప్రతినిధే వారి ద్వారా పేకాట శిబిరం నిర్వహించేందుకు పోలీసులను మేనేజ్ చేస్తున్నారనే ప్రచారం నడుస్తోంది. ఎస్పీ మలికాగర్గ్ దృష్టిసారించి ప్రత్యేక బృందాన్ని పంపి అరెస్టు చేయించారు. డీఎస్పీ అశోకవర్ధన్‌ను వివరణకోరగా పోలీసుల హస్తం ఉందా? లేదా? అన్న విషయం నిగ్గుతేల్చుతామని స్పష్టం చేశారు.

## పురోహితులకు సన్మానం

**యర్రగొండపాలెం:** కార్తీక మాసం సందర్భంగా ఆర్య వైశ్య సంఘం నాయకుడు, విద్యా కమిటీ మాజీ చైర్మన్ గోళ్ల వీరవెంకట సుబ్బారావు బ్రాహ్మణ పురోహితులను సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల్లోని 25 మంది పురోహితులు, పండితులకు ఆయన వస్త్రాలు బహూకరించి సత్కరించారు. పురోహితులు ఆయన కుటుంబానికి ఆశీర్వచనలు చేశారు. ప్రముఖ కవి శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రాలో భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి


క్రీడా కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

**మార్కాపురం టౌన్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో యువత, క్రీడాకారులు, విద్యార్థులు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా కిట్లను సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు సీఎం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. పట్టణ, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ఈ పోటీల్లో మార్కాపురానికి గుర్తింపు తీసుకురావాలని కోరారు. సచివాలయాల పరిధిలో క్రీడాకారులను గుర్తించి పేర్లు నమోదు చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈనెల 16 వరకు పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించి క్రీడాకారులు, తల్లిదండ్రులకు పోటీలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్–2 అంజమ్మ శ్రీనివాసులు, కమిషనర్ గిరికుమార్, డీఈ సుబానీ, మున్సిపల్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.